# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ సోమవారం, 24 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 206 పేజీలు 08 వెల : 6/-





### 8 మంది కోసం కొనసాగుతున్న

## సహాయక చర్యలు

- ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలో ధ్వంసమైన ఆక్సిజన్ పైపులు
- సంఘటనా స్థలంలో పరిస్థితిని సమీక్షిస్తున్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు
- ఎన్డీఆర్ఎఫ్, సైనిక, హైడ్రా బృందంతో కలిసి సొరంగంలోకి వెళ్లిన మంత్రి జూపల్లి
- కుటుంబ సభ్యులకు ఫోన్‌లో సమాచారం చెప్పిన అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్‌లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సొరంగంలో మట్టి, నీరు భారీగా చేరడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. కృష్ణానది నుంచి మన్నెవారి పల్లి వరకు ఏర్పాటు చేస్తున్న ఈ సొరంగం పనుల్లో టన్నెల్ కూలిన సంగతి తెలిసిందే. ఇద్దరు ఇంజినీర్లు, ఇద్దరు ఆపరేటర్లు, నలుగురు కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ, సింగరేణి రెస్క్యూ టీమ్, హైడ్రా తదితర సిబ్బంది రక్షణచర్యలు చేపట్టారు. 36 గంటలుగా అవిశ్రాంతంగా మట్టిలో కూరుకుపోయిన బాధితులను రక్షించడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. టన్నెల్ కూలడంతో ఆక్సిజన్ పైపులు ధ్వంసమయ్యాయి. దాంతో సొరంగంలో ఇరుక్కున్న బాధితులకు



### లైనింగ్ దెబ్బతిని

## టన్నెల్ కూలింది

**సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నల్లగొండ జిల్లాకు సాగు, తాగునీరు అందించే లక్ష్యంతో 20 ఏండ్ల కిందట నాలుగేండ్ల కాలపరి మితితో రూ.2వేల కోట్లు కేటాయించి సొరంగాన్ని పూర్తి చేయాలని నిర్ణయించాం. పాలకుల నిర్లక్ష్యం వల్ల సొరంగం పనులు 20 ఏండ్ల దాకా కొనసాగాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో ఈ ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో నయా పైసా ఖర్చు పెట్టలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెట్‌లో రూ.4.50 వేల కోట్లు కేటాయించి పది రోజుల క్రితం పనులు ప్రారంభించారు. గత పాలకుల నిర్వహణా లోపం వల్ల లైనింగ్ దెబ్బతిని టన్నెల్ కూలింది. అందులో 8 మంది ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. వారిని కాపాడటానికి రెస్క్యూ టీమ్స్ కృషి చేస్తున్నాయి. ప్రపంచంలోనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 43 కిలోమీటర్ల సొరంగ మార్గాన్ని సాహసోపేతంగా నిర్మిస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్న నాయకుల మాటలకు విలువలేదు.

### వైభవంగా మహా కుంభాభిషేక

## సంప్రోక్షణ..

**యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ స్వర్ణ విమాన గోపురం ఆవిష్కరణ**

- కుటుంబ సమేతంగా పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సీఎంను స్వాగతం పలికిన దేవాదాయ మున్సిపల్ సెక్రెటరీ శైలజ, కలెక్టర్ హనుమంతరావు, ఈవో భాస్కరరావు





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయం దివ్య విమాన స్వర్ణ గోపురాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ఉదయం 11 54 నిమిషాలకు వానమామలై పీఠం 31వ పీఠాధిపతులు మధుర కవి శ్రీరామానుజ జీయర్ స్వామి దివ్య మంగళ శాసనాలతో వేద పండితులు, రుతికులు, వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య దివ్య విమాన స్వర్ణ గోపురాన్ని 25 కళశాలలతో అభిషేకం, మూలమూర్తి హననం నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైభవోపేతంగా ఆగమశాస్త్ర ప్రకారం, మూల నక్షత్ర యుక్త వృషభ లగ్న పుష్కరాశసుముహూర్తాన శ్రీ సుదర్శన లక్ష్మీ నరసింహస్వామి వారికి అంకితం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు హైదరాబాద్ నుండి రోడ్డు మార్గాన యాదగిరిగుట్టకు చేరుకున్నారు. పంచకుండా యాగం జరిగిన యాగ స్థలానికి చేరుకొని మహా పూర్ణాహుతి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఉత్తర గోపురం ద్వారా స్వర్ణ గోపురానికి చేరుకున్నారు మహా సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం ఆలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో కుటుంబ సమేతంగా ముఖ్యమంత్రితో సహా పాల్గొన్న ప్రముఖులంతా పూజలు నిర్వహించారు. ఈ స్వర్ణతాపడం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజ రామయ్య లతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేంనరేందర్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం, బండ్రు శోభారాణి , మఠాధిపతులు, యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఈవో భాస్కరరావు తో సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ స్వర్ణ విమాన గోపురం దేశంలోనే ఎత్తైనదిగా రికార్డు సృష్టించింది. 50.5 అడుగుల ఎత్తు 10,759 చదరపు అడుగుల వైశాల్యం. 68 కిలోల బంగారం, 3.90 కోట్ల ఖర్చు తో స్వర్ణ గోపురం ఏర్పాటు చేయడం జరిగింది...

వానమామలై మఠం 31వ పీఠాధిపతులు శ్రీరామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.



### దాయాదిపై

## భారత్ ఘన విజయం

- ఆరు వికెట్ల తేడాతో విక్టరీ.. విరాట్ శతకంపై ఉత్కంఠ
- ట్రోఫీలో సెమీస్‌కు చేరువలో టీమిండియా
- దేశవ్యాప్తంగా అభిమానుల సంబరాలు



7లో..

### ప్రభుత్వాలు మారినా..

## పాలన మారలే

- బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా.. నాయకులు మారినా.. పాలన మాత్రం మారలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనతో విసుగు చెందిన ప్రజలు.. మార్పు కోసం కాంగ్రెసను గెలిపిస్తే.. ఈ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ విధానాలనే అనుసరిస్తూ ప్రజా సమస్యలను గాలికొదిలేసిందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆదిలాబాద్ జిల్లాలోని పార్టీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తున్న ఏకైక జాతీయ పార్టీ బీజేపీ అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 14 నెలలైనా ఇప్పటికీ ప్రజలు, కార్మికులు, రైతులకు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలను సక్రమంగా అమలు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో సీఎంలు మారినా పాలన మాత్రం అదే విధంగా ఉందని విమర్శించారు.

### కాంగ్రెస్ స్కాంలపై

## కేంద్రం మౌనమెందుకు?

**రేవంత్‌కు బీజేపీ రక్షణ కవచంగా నిలుస్తోంది: కేటీఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్కాంలకు పాల్పడుతున్నా కేంద్రం పట్టించుకోవడంలేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. సాక్ష్యాధారాలతో తాము ఫిర్యాదు చేసినా మౌనంగా ఎందుకు ఉంటోందని ఆయన ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డికి బీజేపీ రక్షణ కవచంగా నిలుస్తోందని, పరోక్షంగా కాపాడే యత్నం చేస్తోందన్నారు. సరైన సమయంలో రేవంత్ బీజేపీలో చేరతానని హామీ ఇవ్వడంవల్లే కేంద్రం ఆయన్ను కాపాడుతుందన్న అనుమానం కలుగుతోందన్నారు. ఇంతకు ముందు కాళేశ్వరం ప్రాజెక్టు ప్రమాదంపై ఆగమేఘాలమీద స్పందించిన కేంద్రం.. సుంకిశాల ప్రాజెక్టులో రిటైనింగ్ వాల్ కూలిన ప్రమాదంతోపాటు తాజాగా ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన పెను ప్రమాదాలపై కనీసం స్పందించడంలేదని కేటీఆర్ చెప్పారు. కేంద్రం విడుదల చేసిన రూ.1337 కోట్ల కేంద్ర పట్టణాభివృద్ధి, పురపాలకశాఖ నిధులను రేవంత్ తన సొంత బావమరిదికి కట్టబెడుతూ అమృత్ పథకంలో స్కాం వివరాలను తానే వెళ్లి సాక్ష్యాలు అందించినా కేంద్రం స్పందించడం లేదని ఆరోపించారు.



TIMES OF VARTHA (24-02-2025)MADK_times of varha main (13-2).qxd 2/24/2025 6:22 AM Page 2

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
24-02-2025


## కళాశాల విద్య జీవితాన్ని మలుపు తిప్పుతుంది



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

కళాశాల విద్య జీవితాన్ని మలుపు తిప్పుతుందని మాజీ డిఎస్పీ లక్ష్మీ రెడ్డి అన్నారు. ఆదివారం బోధన్ పట్టణం లోని విజేత కళాశాల సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థులు కరస్పాండెంట్ అంజనీదేవి రమణారెడ్డి లను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మీ రెడ్డి విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు . తల్లిదండ్రుల ఆకాంక్ష అనుగుణంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రతి ఒక్కరు ఉన్నత స్థానాలలో స్థిరపడాలని సూచించారు. ఏకాగ్రతతో విద్య నభ్య సించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, విజేత కళాశాల ఉపాధ్యాయులు, ట్రస్మా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ తోవలో వెళ్తున్న కాంగ్రెస్‌కి మేధావులు బుద్ధి చెప్పాలి

- హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ హామీల అమలు ఎక్కడ
- అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా





టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పది సంవత్సరాలు పరిపాలించిన టీఆర్ఎస్ పార్టీని ప్రజలు పాతిపెట్టగా అదే త్రోవలో వెళ్తున్న కాంగ్రెస్ పార్టీకి సైతం మేధావులు తగిన బుద్ధి చెప్పాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఉమ్మడి నిజామాబాదు, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నగరంలో ఓల్డ్ కలెక్టర్ మైదానం, అమరవీరుల పార్క్ లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థుల తరుపున నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో వీరులు ఆత్మబలిధానం చేసుకుంటే వారి త్యాగాలను, ఆశయాలను తుంగలో తొక్కిన బీఆర్ఎస్ ను బొంద పెడితే అదే తోవలో పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సైతం మేధావులు, విద్యావంతులు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. హైదరాబాద్ భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా కాంగ్రెస్ ప్రకటించిన యూత్ డిక్లరేషన్ హామీలు ఎన్ని అమలు చేసారో ముఖ్య మంత్రి రేవంత్ సమాధానం చెప్పాల న్నారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలు, హామీలలో అమర వీరుల కుటుంబాలకు 25 వేలు, యువతకు ఏడాది కాలంలో రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు 4వేల భృతి, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు 15వేలు, 18 సంవత్సరాలు నిండిన యువతులకు ఎలక్ట్రికల్ స్కూటీ, విద్య భరోసా ఇవన్నీ ఉత్తుత్తి హామీలేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేక వారి పదవి కాలాన్ని పెంచి వారి నెత్తిమీద భారం మోపుతూ మరో పక్క నిరుద్యోగత పెంచిన బీఆర్ఎస్ తోవలోనే కాంగ్రెస్ నడుస్తుందన్నారు. 317 జీవోకు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ పోరాడి లాఠీ దెబ్బలు తిని, జైళ్లకు పోయిన సందర్భాన్ని గుర్తు చేసారు. మండలిలో నిరుద్యోగుల తరుపున, టీచర్ల సమస్యల తరుపున ప్రశ్నించే గొంతు కలు కావాలి కానీ గులాంగిరి చేసే గొంతుకలు కాదా న్నారు. నిరుద్యోగ యువత, టీచర్స్ పక్షాన పోరాడే బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులు అంజిరెడ్డికి, మల్క కొమురయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కరించని పక్షంలో ప్రభుత్వాలపై ఉద్యమాలు తీవ్రతరం

### ఏఐపిఎస్యు జాతీయ కార్యదర్శి షఫీవుల్లా

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



విద్యారంగ సమస్యలు పరిష్కరించని పక్షంలో ఏఐపిఎస్యు ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉదృతం చేస్తామని రాష్ట్ర కార్యదర్శి షఫీ ఉల్లా అన్నారు. అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర మహాసభలు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో రెండు రోజులపాటు నిర్వహించారు. తదనంతరం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఏఐపిఎస్యు తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆలిండియా కార్యదర్శి షఫీ ఉల్లా మాట్లాడుతూ. ఏఐపిఎస్యు గత 7 దశాబ్దాలుగా నిరంతరం విద్యరంగా సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు చేస్తుందన్నారు. ఈ రెండు రోజుల పాటు జరిగిన ఈ మహాసభలలో గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. అందుకోసం ఒక నూతన కమిటీని 13 మంది సభ్యులతో ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు. ఇందులో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుగా బోడ అనిల్, మన్నె కుమార్ ఎన్నికయ్యారని, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బేగరి సాయి కుమార్, ఉపాధ్యక్షులుగా రాజు, కోశాధికారిగా ఆనంద్, అదేవిధంగా ఎనిమిది మంది కమిటీ సభ్యులతో కమిటీ ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఆర్ఎస్పి పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కౌడగాని శివాజీ, ఆర్ఎస్పీ పార్టీ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి యార్లగడ్డ సాయిబాబా, యుటియుసి రాష్ట్ర కన్వీనర్ ప్రభాకర్, మహిళా రాష్ట్ర కన్వీనర్ విజయలక్ష్మి, రాష్ట్ర నాయకులు గోపాల్ సింగ్, పరమేశ్వర్ రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులారా.. మీ ఓటు వృధా చేసుకోకండి..

- అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55వేల ఉద్యోగాల నియామకం చేసిన ఘనత రేవంత్ రెడ్డి
- పట్టభద్రుల సమస్యల కోసం ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేయండి
- మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

పట్టబద్రులారా మీ ఓటు వృధా చేసుకోవద్దని, మీకోసం మీ సమస్యల కోసం పోరాడే ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే బుఖ్య మురళి నాయక్ పిలుపునిచ్చారు.

ఆర్మూర్ పట్టణ కేంద్రంలో పీవీఆర్ హెూటల్ మామిడిపల్లిలో పట్టభద్రులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి, పట్టభద్రుల ఆర్మూర్ నియోజక వర్గ ఇన్చార్జ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూఖ్య మురళి నాయక్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హాంధన్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టభద్రులరా మీరు గత ప్రభుత్వ హయంలో ఎంతో కష్టపడి చదివి ఉద్యోగం చేయాలన్న తపనతో చూసి చూసి విసుగు చెంది ఎంతో మంది విద్యార్థులు తమకు ఇక ఉద్యోగాలు రావని తమ ప్రాణాలను తీసుకున్న విషయం మీకు తెలిసిందేనన్నారు. కానీ మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే 55 వేల ఉద్యోగ నియామకాలు ఇచ్చి నిరుద్యోగ యువతకు అండగా నిలిచిన ప్రభుత్వం అంటే అది మన రేవంత్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ఎన్నికల్లో వచ్చి మాయ మాటలు చెప్పే బీజేపీ, బిఆర్ఎస్, నాయకుల మాటలు నమ్మి మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేయాలని, మీకు ప్రభుత్వానికి వారధిగా ఉండి పట్టభద్రుల సమాస్యలకై పోరాడే నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మాజీ గ్రంథాలయ చైర్మన్ నారా చంద్రబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ పండిట్ పవన్, నిజాంసాగర్ కెనాల్ మాజీ చైర్మన్ సాయి రెడ్డి, ఆర్మూర్, నందిపేట్, మాక్లూర్, ఆలూరు, లోకేశ్వర్ మండలాల అధ్యక్షులు, స్థానిక మాజీ కౌన్సిలర్ రవి గౌడ్, మార్కెట్ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ జీవన్, మాజీ కౌన్సిలర్ కాశీరం, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 1981- 82 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్/ రుద్రూర్

నిజామాబాద్ జిల్లాలోని రుద్రూర్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1981 – 82 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ముందుగా తమకు విద్య బోధించిన గురువులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పూర్వ విద్యార్థులంతా ఒకే చోట చేరి విద్యార్థి దశలో అప్పటి తీపి జ్ఞాపకాలను పంచుకున్నారు. అనంతరం ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర మాజీ కార్యదర్శి పి. రవికిరణ్, మండల విద్యాధికారి కే. శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు నూతపల్లి గణేష్, నారాయణ, ప్రభాకర్, శంకర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా టీజీ సెట్ పరీక్ష..

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి





టీజీ సెట్ 2025 5వ తరగతి ప్రవేశ పరీక్షను టీజీఆర్ఎస్, జేసీఎల్జీ బోధన్, ఎడపల్లిలో ఆదివారం నిర్వహించినట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గంగా శంకర్ తెలిపారు. ఉదయం 11గంటల నుంచి ఒంటి గంట వరకు పరీక్ష జరిగిందని ఆయన తెలిపారు. 190మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా, 186మంది పరీక్షకు హాజరయ్యారన్నారు. నలుగురు విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారన్నారు. పరీక్ష ప్రశాంతంగా జరిగిందని గంగాశంకర్ తెలిపారు. రెవెన్యూ, పోలీస్, వైద్యా ఆరోగ్యశాఖ సిబ్బంది సహకారంతో ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగిందని గంగాశంకర్ తెలిపారు.

## అతి పురాతనమైన ఎల్లమ్మ ఆలయానికి విశిష్టత ఉంది

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా

### ఎల్లమ్మకు బోనం ఎత్తిన అర్బన్ ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కల్చరల్





నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్టలో గల అతి పురాతనమైన ఎల్లమ్మ ఆలయానికి ప్రత్యేక విశిష్టత ఉందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఎల్లమ్మ గుట్టలోని ఎల్లమ్మ ఆలయ దశమ వార్షికోత్సవం సందర్బంగా ఎల్లమ్మ ఆలయ గుడి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల జాతర కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతు అతిపురాత ´నమైన ఎల్లమ్మ ఆలయానికి ప్రత్యేక విశిష్టత ఉందన్నారు. గత మూడు రోజులుగా పూజ, హెూమం, నైవేద్యం కార్యక్రమాలు భక్తులందరు ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించడం తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టేల ఉందన్నారు. ఆది పరశక్తి ఎల్లమ్మ ఆశీస్సులతో ఇందూర్ నగర ప్రజలందరు సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యలతో, రైతులకు సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు అధిక పంటలు పండించాలని పిల్లజల్లా, గొడ్డు గోదా అన్నింటిని కాపాడాలని అమ్మ వారిని వేడుకున్నారు. పసుపుబోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మినారాయణ, మాజీ కార్పొరేటర్ న్యాలం రాజు, బొబ్బిలి వేణుగోపాల్, రెంజర్ల నరేష్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలువలో పడి వ్యక్తి మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని ఏఆర్పి క్యాంప్ గ్రామ సమీపంలోగల నిజాంసాగర్ డి46 కాలువలో ఆదివారం వినోద్ (30) అనే యువకుడి మృతదేహం లభ్యమైంది. మహారాష్ట్ర లోని బిలోలికి చెందిన వినోద్ అంబం గ్రామ సమీపంలోని ఇటుక బట్టిలో పని చేస్తున్నారు. కాగా ఆదివారం ఆయన మృతదేహం కాలువలో పడివుండడాన్ని గమనించిన స్తానికులు విషయాన్ని ఎడపల్లి పోలీసులకు సమాచారం అందించారు. స్తానికుల సమాచారం మేరకు ఎడపల్లి పోలీసులు సంఘటన స్తలానికి వచ్చి కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



సాలురా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 2007–08 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒక్క చోట కలుసుకున్నారు. ఒకరికొకరు యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తాము చదువుకున్న సమయంలో అధ్యాపకులు బోధించిన తీరును వారు ఇచ్చిన సందేశాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ తమ జీవితాన్ని నిలబెట్టుకునే విధంగా చేసిన విధానాన్ని ఒకరికొకరు పంచుకున్నారు. నాటి విద్యార్థులమంతా నేడు వివిధ ప్రాంతాల్లో స్థిరపడి జీవనం సాగిస్తూ మళ్లీ పాఠశాలకు రావడంతో ఆనాటి జ్ఞాపకాలు గుర్తొచ్చాయని తెలిపారు. ఈ సదర్భంగా తమకు పాఠాలు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. రోజంతా ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
24-02-2025
3

# అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి యోగా పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

డ్రీమ్ యోగ అండ్ ఫిట్నెస్ సొసైటీ ఫౌండర్, టోర్నమెంట్ నిర్వాహకులు ముల్కల్ల శంకర్ ఆధ్వర్యంలో పట్టణంలో మొట్టమొదటిసారిగా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగా పోటీలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జిఎం దేవేందర్, ఆల్ ఇండియా యోగ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిడ్జ్ భూషణ్ పురోహిత్, తెలంగాణ యోగ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ రవికుమార్, యోగా థెరపిస్ట్ సత్య రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి కనపర్తి రమేష్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు హాజరై, ముందుగా ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన పతాంజలి యోగ గురువు చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేసి, అఖండ జ్యోతి వెలిగించి, జ్యోతి కాగడాతో రన్ నిర్వహించారు. ఈసందర్భంగా సింగరేణి ఏరియా జిఎం దేవేందర్ మాట్లాడుతూ, యోగా వలన ఆరోగ్యానికి ఎంతో మేలు జరగడమే కాకుండా మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని, వ్యక్తి దృఢంగా ఉన్నప్పుడే కుటుంబం బాగుంటుందని,కుటుంబం బాగుంటేనే ఊరు బాగుంటుందని తద్వారా దేశం బాగుపడుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో



యోగా పోటీలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. పాఠశాలల్లో విద్యార్థులకు యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణకు సింగరేణి నుండి ఎటువంటి సహాయ సహకారాలు అందించడానికైనా సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ పోటీల్లో హైదరాబాదు నుండి విచ్చేసిన నిష్ణాతులైన న్యాయ నిర్ణేతల సమక్షంలో 30 జిల్లాల నుండి విచ్చేసిన యోగా సాధకులు 8 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల పైబడిన వారు ఈ కార్యక్రమంలో పాల్గొనగా,యోగ పోటీలలో పాల్గొన్న 14 విభాగాలుగా విభజించి, పోటీలు నిర్వహించారు. ఈ యోగ కార్యక్రమంలో సూర్య నమస్కారాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్లు అయినా కొంపెల్లి రమేష్ తల్లి చిత్రపటానికి, బర్ల సదానందం తండ్రి చిత్ర పటానికి అతిథులు,యోగ సభ్యులు నివాళులు అర్పించారు. ఈ యొక్క కార్యక్రమంలో యోగ మాస్టర్లు ,బర్ల సదానందం,కొంపెల్లి రమేష్ ,బడికల సంపత్ ,మద్ది శంకర్ ,లయోలా కుమార్ ,ఎగ్గేటి రాజేశ్వరరావు, పోలు సంపత్ ఎగ్గేటి రాజమౌళి,డిఎస్ రావు ముల్కల్ల సాయి లు పాల్గొన్నారు.

# విశ్వశాంతి యాగంలో పాల్గొన్న టీఎన్జీవో నేతలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న విశ్వశాంతి యాగంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, పట్టణ అధ్యక్షుడు నాగుల గోపాల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల సత్వర పరిష్కారం కావాలనే సంకల్పంతో యాగంలో పాల్గొన్నామని, ఎవరైనా టీఎన్జీవో సభ్యులు యాగంలో పాల్గొనాలనుకుంటే ఏవీఆర్డీ ప్రసాద్ సెల్ నెంబర్ 9866135845 ను సంప్రదించాలని సూచించారు.

# ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయని పక్షంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తాం

## రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలి

## పి.డి.ఎస్.యూ జిల్లా కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న 8 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు చెల్లించని పక్షంలో పట్టభద్రుల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా 8వేల కోట్లకు పైగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు పెండింగ్ లో ఉన్నాయని, ఫీజు రియంబర్స్మెంట్ పథకం మీదనే ఆధారపడి పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకుంటున్నారని, డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీలు పూర్తయిన వారి సర్టిఫికెట్లు తీసుకోలేక పోతున్నారని, రియంబర్స్మెంట్ నిధులు చెల్లించకపోతే ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, కావున విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అదేవిధంగా వచ్చే రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగ అభివృద్ధికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా పిడిఎస్యూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, జిల్లా నాయకులు నిఖిల్, నగర నాయకులు సాయికిరణ్, రాకేష్, భాను, రూపాంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా బేస్ బాల్ సబ్ జూనియర్ బాలికల ప్రోబబుల్స్ జట్టు ఎంపిక

● ప్రోబబుల్స్ జట్టుకు 27 వరకు సన్నద్ధ శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలలో పాల్గొనేందుకు నిజామాబాద్ జిల్లా బాలికల సబ్ జూనియర్ ప్రాబబుల్స్ ఎంపికల ప్రక్రియ పూర్తయినట్లు జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్ తెలిపారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్ధపల్లి క్రీడా మైదానంలో జిల్లా బేస్ బాల్ బాలికల ప్రబబుల్స్ జట్టు 25 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈనెల 23 నుంచి 27 వరకు ప్రబబుల్స్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు శిక్షణ శిబిరం నిర్వహించి తుది జట్టును ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన జిల్లా జట్టు ఈనెల 28 నుంచి మార్చి 2 వరకు గజ్వేల్ లో కేజీ టు పీజీ గ్రౌండ్ లో జరగబోయే రాష్ట్ర సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఈ యొక్క ఎంపిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రిన్సిపల్ నలిని హాజరై ఎంపికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపికైన



క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ శిక్షణ శిబిరంలో మెలకువలు నేర్పించుకొని తుదిజట్టుకు ఎంపికై రాష్ట్ర పోటీలలో జిల్లా జట్టును ప్రథమ స్థానంలో నిలిపి జిల్లా నుంచి అధిక సంఖ్యలో క్రీడాకారులు జాతీయ పోటీలకు ఎంపిక కావడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపల్ స్వప్న, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ వనిత, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, సంయుక్త కార్యదర్శి మర్కంటి సుజాత, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఓ. జోష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు బి. వీణ, శ్రీలత, సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్ వి. మౌనిక పాల్గొన్నారు.

# అటవీశాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





అటవీ శాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా టీజీఈజేఏసి చైర్మన్, టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు, అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు మారం జగదీశ్వర్ ను టీఎన్జీవో ఫారెస్ట్ సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు పొన్న మల్లయ్య,అటవీ శాఖ కాళేశ్వరం జోనల్ కార్యదర్శి సుభాష్, కవ్వాల్ సర్కిల్ రిప్రజెంటెటివ్ అజర్ లు కోరారు. శనివారం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయనను టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో వారు అటవీ శాఖ సంఘం నాయకులతో కలిసి గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జగదీశ్వర్ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల పద్మశాలి నేతలతో నేసిన అగ్గిపెట్టెలో పట్టే పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం వారు టిజేఈజేఏసి చైర్మన్ జగదీశ్వర్ తో భేటీ అయి, పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అడవి శాఖలో ఖాళీగా ఉన్న ఎఫ్బిఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పోలీస్ శాఖలో వర్తిస్తున్న జీతభత్యాలు అటవీ శాఖలోని యూనిఫామ్ సిబ్బందికి సైతం వర్తింపజేయాలని, అటవీ శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి పదోన్నతులు కల్పించాలన్నారు. అటవీ శాఖ లోని జూనియర్ ఫారెస్ట్ అధికారుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. స్పందించిన టీజీఈజేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, జూనియర్ ఫారెస్ట్ అధికారుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపు రావు,అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుని మృతి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-





పట్టణ ఫ్లైఓవర్ పైన ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టడంతో షేక్ జిలాని (30) అనే యువకుడు మృతి చెందడం జరిగిందని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియా కేకే ఓసిపి లో లారీ డ్రైవర్లు గా పని చేస్తున్న అన్నదమ్ములైన షేక్ ముగ్ధం, షేక్ జిలానీలు ఇరువురు తమ ద్విచక్ర వాహనం (ఏపీ 01క్యూ8743)పై పని నిమిత్తం మంచిర్యాలకు వెళ్లి, తిరిగి వారి మేనమామ ఇంటికి బెల్లంపల్లికి వెళుతుండగా పట్టణ ఫ్లైఓవర్ పైన ద్విచక్ర వాహనం అదుపుతప్పి, కుడివైపు ఉన్న డివైడర్ ను ఢీకొట్టడంతో వాహన నడుపుతున్న షేక్ జిలాని అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో షేక్ ముగ్ధం తీవ్ర గాయాలపాలు కాగా అతనిని చికిత్స నిమిత్తం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు మృతుని మేనబావమరిది షేక్ సలీం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించండి

● బిజెపి నేత రఘునాథ్ వెరబెల్లి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఫిబ్రవరి 27న జరిగే పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి కి పట్టభద్రుల ఓటర్లు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, గెలిపించాలని ఎమ్మెల్సీ ఎన్నికల పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ రఘునాథ్ వెరబెల్లి కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని గౌతమి నగర్, రామ్ నగర్ గర్మిళ్ళ తదితర ప్రాంతాల్లో పట్టభద్రుల ఓటర్లను కలిసి, బీజేపీ అభ్యర్థి అంజి రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, గత అయిదు సంవత్సరాలుగా బీజేపీ ఆధ్వర్యంలో నిరుద్యోగుల పక్షాన బీజేపీ పార్టీ నిరంతరం పోరాటం చేసిందని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగం భృతి ఇవ్వాక యువతను మోసం చేస్తే, ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ బృతి ఇస్తామని యువ వికాసం పేరుతో మోసం చేసిందని ఆరోపించారు. యువతను అన్ని రకాలుగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థి గెలిస్తే నిరుద్యోగ సమస్యలపై మండలి లో తమ గళాన్ని వినిపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమలో బిజెపి మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, ఆకుల అశోక్ వర్ధన్, అవిడపు రాజా బాబు, బింగి ప్రవీణ్,కంకణాల సతీష్, రెడ్డిమల్ల అశోక్, చక్రి లు పాల్గొన్నారు.

# సేవాదళ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకం ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

అఖిలభారత కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సేవాదళ్ నాయకులు మాట్లాడుతూ, జాతీయ సార్వభౌమత్వానికి ప్రతి వ్యక్తికి తెలిసే దేశవ్యాప్తంగా జాతీయ పతాకాన్ని ఎగరవేయడం ఆనవాయితీగా వస్తున్న పరంపర అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐదు ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ డాక్టర్ నీలకంఠేశ్వర రావు గౌడ్, జిల్లా అధ్యక్షుడు హాఫీజ్ ఉర్ రెహ్మాన్,సేవాదళ్ పట్టణ అధ్యక్షుడు సోత్కు ఉదయ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి పాషా,జిల్లా ప్రధాన కార్యదర్శి జాముల్పూరి నర్సోజి,సేవాదళ్ బ్లాక్ అధ్యక్షుడు పలిగిరి కనకరాజు,కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి,దుర్గం నర్సయ్య ,పైడిమల్ల నర్సింగ్,ఎర్ర రాజు,మేకల శంకర్,రాజేష్,ధనుక్,అజయ్,వంశీ,స్వామి,కుమార్లు పాల్గొన్నారు.



# విద్యార్థులు గొప్ప లక్ష్యంతో ముందుకు సాగాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

చదువుకునే విద్యార్థినిలు బాగా కష్టపడి చదివి, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తమ కష్టాన్ని నమ్ముకోవాలని, సత్ప్రవర్తన కలిగి ఉండి గొప్ప లక్ష్యంతో ముందుకు సాగాలని సింగరేణి మహిళా జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాల కరస్పాండెంట్ హిరాలాల్ ఉపాధ్యాయ సూచించారు. ఆదివారం మండలంలోని అందుగులపేట లో గల కళాశాల ఆవరణంలో జూనియర్, డిగ్రీ, పిజి కళాశాలల ఫెవరల్ పార్టీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా జ్యోతి




ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఫెవరల్ డే పార్టీ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు ఆట పాటలతో ఆహ్లాదంగా గడిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం కళాశాల కరస్పాండెంట్ హీరాలాల్ ఉపాధ్యాయ మాట్లాడుతూ, విద్యార్థినిలు క్రమశిక్షణతో మంచి చదువులు చదువుకొని, మంచి ఉద్యోగాలు సాధించి, ఉన్నత స్థానాలకు వెళ్లి, కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీలు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
24-02-2025
4

# సీఎం రేవంత్ రెడ్డికి ఎన్నికలపై తప్ప విద్యారంగం పై శ్రద్ధ లేదు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎన్నికలపై ఉన్న శ్రద్ధ విద్య రంగంపై లేదని పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ విమర్శించారు. పిడిఎస్యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మార్క్స్ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యారంగ సమస్యలను పరిష్కరిస్తామని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేస్తామని, మెస్ చార్జీలు పెంచుతానని, మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తామని, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తామని చెప్పి, నేడు గద్దెనెక్కిన తర్వాత హామీలను తుంగలో తొక్కి విద్యార్థులను మోసం చేసిన కీర్తి కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్య రంగ సమస్యలను ఎక్కడ కి అక్కడే వదిలేయగా, అదే తీరులో నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే అమలు చేస్తుందన్నారు. దీంతో విద్యార్థులు ఉన్నత చదువులను చదవలేక మధ్యలోనే మానీ వేస్తున్నారని తెలిపారు. విద్యార్థుల పైన రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా ఇచ్చిన హామీలను, విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలన్నారు. విద్యార్థుల బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణ నేడు విద్యార్థులకు బడ్జెట్ నిధులు




కేటాయించడంలో పాలక ప్రభుత్వాలు ఎందుకు చిన్నచూపు చూస్తుందన్నారు. ఇప్పటికైనా దీనిపై ప్రభుత్వం స్పందించి, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఆందోళనలు నిర్వహించి, సెక్రటేరియట్ ను ముట్టడిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ జిల్లా నాయకులు సికిందర్, కార్తీక్, వంశీ, సంతోష్ లు పాల్గొన్నారు

# రోటరీ క్లబ్ సేవలు హర్షనీయం

- రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు, ప్రముఖ ఇంజనీర్ కటకం శ్రీనివాస్
- ఘనంగా రోటరీ క్లబ్ 120వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సమాజ సేవ తో పాటు విద్యారంగాభివృద్ధిని మెరుగుపరచడం, విద్యా ప్రమాణాల కోసం పాటుపడటం, నిరక్షరాస్యత నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా రోటరీ క్లబ్ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న సేవలు హర్షనీయం అని రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు ప్రముఖ ఇంజనీర్ కటకం శ్రీనివాస్ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్, ఏషియన్ వాస్కులర్ ఆసుపత్రి హైదరాబాద్ వారి సౌజన్యంతో స్థానిక బర్కత్పురాలో గల రోటరీ కార్యాలయంలో రోటరీ అంతర్జాతీయ సంస్థ 120వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగర ప్రజలకు ఉచిత వెరికోస్ వెయిన్స్ (రక్తనాళాల) చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు బీరెల్లి విజయరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి క్లబ్ మాజీ అధ్యక్షుడు, అసోసియేట్స్ డైరెక్టర్, ప్రముఖ ఇంజనీర్ కటకం శ్రీనివాస్ హాజరై ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ రోటరీ అంతర్జాతీయ ఆవిర్భవించి 120 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున ఇవే మా శుభాభినందనలు తెలిపారు. గత 120 సంవత్సరాలుగా రోటరీ సంస్థ 200లకు పైగా దేశాలలో సమాజ సేవలో సంస్థ తరఫున పాఠశాలలో మౌలిక సదుపాయాలు, శిశు మహిళల వైద్యం, ఆరోగ్యం, పర్యావరణం, శాంతి సామరస్యం, శుద్ధ నీరు, పరిశుభ్రత అను అంశాలను దృష్టిలో ఉంచుకొని వారి కార్యచరణలో భాగంగా అనేక రకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఇంతే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పోలియో నిర్మూలనలో కీలక పాత్ర పోషిస్తూ పోలియో మహమ్మారిని అంతం చేయటంలో పోలియో మందుని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సహకారంతో అన్ని దేశాలలో పోలియో మందుని అందించిందని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తదనంతరం శిబిరానికి విచ్చేసిన ప్రజలకి ఏషియన్ వాస్కులర్ ఆసుపత్రి హైదరాబాద్ డాక్టర్లు ప్రమోద, సాయిలు ఆధ్వర్యంలో డాప్లర్ ద్వారా స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. శిబిరం ద్వారా దాదాపు 120 మందికి పైగా బాధితులు వినియోగించుకున్నట్లు అధ్యక్షుడు విజయరావ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, జేమ్స్ నిజామాబాద్ అధ్యక్ష కార్యదర్శులు గంగారెడ్డి, పద్మ శ్రీనివాస్, గౌరీ శంకర్, సభ్యులు హరి ప్రసాద్, గోపాల్ కిరణ్, రాజ్కుమార్ సుబేదార్, ఆకుల అశోక్, వేద్ ప్రకాష్ మిట్టల్, చిలక ప్రకాష్, తులసి దాస్ పటేల్, గిరి, శ్రీనివాస్, నర్సింగ్ రావు తో పాటు ఏషియన్ వాస్కులర్ ఆసుపత్రి మార్కెటింగ్ టీం మయూరి టక్కర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్





పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం 25 సంవత్సరాల తర్వాత 1999 -2000 సంవత్సరపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా ఆదివారం బోనకల్లో జరిగింది. విద్యార్థులు, ఉపాధ్యా యులు తమ గత స్మృతులను నెమరవేర్చుకున్నారు. ఉపాధ్యాయులను శాలువా మెమెంటోతో ఘనంగా సత్కరించారు. అనంతరం వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు వీరయ్య, అప్పటి ఉపాధ్యాయులు ఇటీవల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా రిటైర్ అయిన విద్యాధరి ,అంబటి శాంతయ్య ,ఇటీవల రిటైర్ అయినటువంటి ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు, ఎస్కె హుస్సేన్, ఎన్ ప్రసాద్ ,జి ప్రసాద్ ,ఎన్వి రమేష్ వీరితోపాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాలకు హాజరైన కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ కైసర్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



నల్గొండ జిల్లా చింతపల్లి మండలం పికే మల్లేపల్లి లో రెండో జాన్ పహాడ్ గా పేరొందిన హాజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలు దర్గా ముత్తవల్లి చాంద్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉర్సు ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ కుటుంబ సభ్యుల సమేతంగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం కైసర్ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా పీకే మల్లేపల్లి హాజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలు జరుగుతాయి అని అన్నారు హిందూ ముస్లింలు కలిసి మెలిసి ఉండి ఐకమత్యంగా ఉండాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముతవల్లి చాంద్ పాషా ,లతీఫ్, యునూస్ పాషా,షరీఫ్,తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వినతి

**పుట్టపాక పద్మశాలి సంఘం**

టైమ్స్ అఫ్ వార్త - మునుగోడు రిపోర్టర్ గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు- ఎక్స్ సర్పంచ్ సామల భాస్కర్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నిక కాబడిన పద్మశాలి సంఘం పుట్టపాక సంఘం అధ్యక్షులు గజం హనుమంతు, ప్రధాన కార్యదర్శి గుడెల్లి బాలరాజు, కార్యవర్గం సభ్యులతో కలిసి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ కలిసి చేనేత కళాకారులు తీసుకున్న వ్యక్తిగత రుణాలుశ రుణమాఫీ చేయుట మరియు చేనేత సహకార సంఘాల క్యాష్ గ్రేడ్ రుణాలను త్వరితగతిని మాఫీ చేయుట కొరకు. నేతన్న పొదుపు పథకం జియో టాగ్ మగ్గం ఉన్నవారికి గతంలో ఉన్న మాదిరిగా నెలకు రూ.1200లు, మొదటి అనుబంధ కళాకారునికి రూ.1000లు, రెండవ అనుబంధ చేనేత కళాకారునికి రూ.800 లు పొదుపు చేసుకొనుటకు అవకాశం కల్పించాలని,గత ఎమ్మెల్యే సిడిపి నిధులతో ఐదు లక్షల రూపాయలతో పద్మశాలి సంఘ భవనం అసంపూర్తిగా ఉన్నందున, ఆయొక్క భవనమును ప్రహరీ గోడ తో సహా పూర్తి చేయుటకు రూ.25 లక్షల నిధులను మంజూరు చేయించగలరని వినతి పత్రం ఇచ్చినారు. దీనికి ఎమ్మెల్యే స్పందించి, చేనేత రుణమాఫీ కానీ, నేతన్న పొదుపు పథకం గతంలో మాదిరిగా ఉండేందుకు మంత్రి తో మాట్లాడి అమలుకు కృషి చేస్తానని, పద్మశాలి సంఘ భవనం అయ్యే ఖర్చులను ఎస్టిమేట్ చేయించి, ఆ యొక్క నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినారు. ఎమ్మెల్యే ఇచ్చిన వినతిపత్రంలకు స్పందించి హామీ ఇచ్చినందున పుట్టపాక గ్రామం తరపున వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు పద్మశాలి సంఘం పుట్టపాక కార్యవర్గం తెలియజేశారు. ఈయొక్క కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గజం హనుమంతు తో పాటు గౌరవ అధ్యక్షులు: తిరందాసు దశరథ, ఉపాధ్యక్షులు: గజం వెంకటేశ్వర్లు, పానుగంటి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి: గుడెల్లి బాలరాజు, కోశాధికారి: ఐటి పాముల శంకర్, సహాయ కార్యదర్శి: చెరిపెల్లి అఖిల, కార్యవర్గ సభ్యులు: వంగర శ్రీనివాసరావు, కోడి శివరాములు, వాసం మహేష్, గంజి శంకరయ్య, తడక వెంకటేశ్వర్లు, గజం రమేష్, గుండు చంద్రకళ, గౌరవ సలహాదారులు: సామల భాస్కర్, గజం శ్రవణ్ కుమార్, పానుగంటి నరసింహారావు గారలు పాల్గొన్నారు.

# నేర్సుల ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన మండల బిజెపి నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన నేర్సుల ఎల్లయ్య పంట నష్టపోయి తీవ్ర మనస్థాపానికి లోనై ఆత్మహత్య చేసుకున్న ఎల్లయ్య కుటుంబ సభ్యులను చింతకాని మండల అధ్యక్షులు కొండా గోపి ద్వారా సమాచారం తెలుసుకున్న మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు ,జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ పరామర్శించి, వారికి ఆర్థిక సహాయంగా రూ.5000ల సహాయం చేయడం జరిగింది. మనోధైర్యం చెందకుండా ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వెంటనే కాంగ్రెస్ గవర్నమెంట్ చనిపోయిన ఎల్లయ్య కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని వారు కోరారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి, మాజీ మండల అధ్యక్షులు ఆలస్యం వీరప్రసాద్, వందనం మాజీ సర్పంచ్ కొరిపెల్లి శ్రీను, అనగాని రామారావు,షేక్ సిద్దుమియా, బక్కసత్యమూర్తి,నారపోగు నర్సింహారావు, లచ్చగూడెం బూత్ అధ్యక్షులు చింతాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు శవ రాజకీయాలు మానుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని లచ్చగూడెంలో మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు నివాసంలో చింతకాని మండల కాంగ్రెస్ అంబటి వెంకటేశ్వరరావు అధ్యక్షత విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో అంబటి మాట్లాడుతూ లచ్చగూడెం గ్రామానికి చెందిన నేర్సుల ఎల్లయ్య అనే రైతు సమస్యల వల్ల ఆత్మహత్య చేసుకుంటే దానిని ప్రభుత్వ హత్యగా వక్రీకరించుట సరైన పద్ధతి కాదని, బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో రైతులు ఎందరో ఆత్మహత్య చేసుకుంటే పట్టించుకునే వాళ్లే లేరు. బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రతిదీ శవ రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. రాజకీయ కోణంలో ప్రతిదీ చూడవద్దని తెలిపారు. మా కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతాంగానికి ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎంతో కృషి చేస్తున్నారని ముఖ్యంగా మధిర నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పథకాలను,అభివృద్ధి చేస్తుంటే టిఆర్ఎస్ నాయకులు తట్టుకోలేకపోతున్నారు అని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు కొప్పుల గోవిందరావు, సట్టు వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ నాయకులు ఓర్సు వీరభద్రం, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె పాషా, లచ్చగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గొడుగు రమేష్, మేకపోతుల నాగేశ్వరరావు, సోపరా రంగారావు, దమ్మలపాటి భూషయ్య, దమ్మాలపాటి గోపి, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం న్యాయవాదుల సవరణ బిల్లు(2025)ని విత్ డ్రా చేసుకోవడం హర్షణియం

**లాయర్స్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి స్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరంపర సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కుర్మ ఎల్బీనగర్ లోని లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర కార్యాలయంలో పత్రికా ప్రకటన విడుదల చేసిన సందర్భంగా లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మునుగోడు నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి,హైకోర్టు ప్రముఖ న్యాయ వాది మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం న్యాయవ్యవస్థలో కొన్ని మార్పులు తీసుకురావడం కోసం అడ్వకేట్ అమెండ్మెంట్ యాక్ట్ 2025 చేయడం జరిగింది. ఈ యాక్టులో న్యాయవా దులకు న్యాయ మూర్తులకు అదేవిధంగా న్యాయవ్యవస్థకు చాలా పరిమితమైనటువంటి అధికారాలని స్వయం ప్రతిపత్తిని తగ్గించే విధంగా ఉండడంతో రాష్ట్రవ్యాప్తంగా మా లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ మరియు అనేక న్యాయవాద సంఘాలు ఈ బిల్లు మార్చుకోవాలని సూచనలు తెలియజేయడం జరిగింది. దేశవ్యాప్తంగా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అదే విధంగా అనేక న్యాయవాద సంఘాలు కూడా వ్యతిరేకించాయి అందుకు అనుగుణంగా ప్రజాభిప్రాయాన్ని, న్యాయవాదుల యొక్క అభిప్రాయాలని గౌరవిస్తూ ఈ బిల్లును విత్ డ్రా చేసుకున్నట్టుగా ప్రకటించడం హర్షనీయమన్నారు ఇది ప్రజాస్వామ్యానికి ,భారత రాజ్యాంగాన్ని, ప్రజాభిప్రాయాలను, గౌరవించడం అనేది మంచి శుభ పరిణామమని తెలియజేస్తున్నాం అన్నారు అదేవిధంగా రాబోయేటటువంటి రోజులలో న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఏర్పాటు చేయాలి, స్వయం ప్రతిపత్తిని కొనసాగించాలని లాయర్స్ పురం ఫర్ సోషల్ జస్టిస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేంద్ర ప్రభుత్వానికి సూచిస్తున్నాం అన్నారు.

# చిన్న నాగారంలో ఘనంగా బోనాల పండుగ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మండలంలోని చిన్న నాగారం గ్రామంలో ఘనంగా బోనాల పండగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కురుమ బలరాం. పీరు గొండ. సాయి గొండ. కళ్యాణం రమేష్. బసంత్. పిట్ల మొగులయ్య. పలువురు గ్రామస్తులు, పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
24-02-2025


# కళలను ప్రేమించే వారిని ప్రోత్సాహించాలి

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- మానసికంగా ఉల్లాసాన్ని కలిగించేవి నాటకాలు
- కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం
- వర్దన్నపేటలో ప్రారంభమైన 51వ ఉభయ రాష్ట్రాల ఆహ్వాన నాటక పోటీలు




**వర్దన్నపేట,23ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**

కళలను ప్రేమిస్తూ నాటక రంగంలో రాణించే కళాకారులను ప్రోత్సాహించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం వర్దన్నపేట మండల కేంద్రంలోని భారతీయ నాటక కళా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన 51వ ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటక పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ అంతరించిపోతున్న యాభై నాటక రంగానికి వర్దన్నపేట భారతీయ నాటక కళా సమితి జీవం పోస్తుందని కళలను, కళాకారులను ప్రోత్సహించడంలో కళా సమితి ఎప్పుడు ముందుంటుందని కళా సమితి సేవలను కొని యాడారు. కళా సమితి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వర్దన్నపేట అన్ని రంగాలలో ముందుండాలని ఆశించారు.

**మానసికంగా ఉల్లాసాన్ని కలిగించేవి నాటకాలు**
**కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**

నాటకాలు ప్రతి వ్యక్తికి మానసికంగా ఉల్లాసాన్ని కలిగిస్తాయని కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. భారతీయ నాటక కళా సమితి ఆధ్వర్యంలో గత యాభై ఏళ్ళుగా రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటక పోటీలు నిర్వహిస్తూ ఎంతోమంది కళాకారులను తీర్చిదిద్దడం అభినందనీయం అని అన్నారు. అదేవిదంగా నాటక కళా సమితి అభివృద్ధికి కొన్ని ఏళ్ళుగా తన సహాయ సహకారాలు అందిస్తున్నానని భవిష్యత్ లో కూడా తన సహకారం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా అతిధులను కళా సమితి అధ్యక్షులు మహ్మద్ అఫ్సర్ ఆధ్వర్యంలో శాలువా కప్పి మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం కళా సమితి అభివృద్ధికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించిన వద్లకొండ శ్రీనివాస్, సమ్మెట శ్రీనివాస్ లలిత దంపతులను శాలువా కప్పి మెమెంటో అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళా సమితి సభ్యులు మాశెట్టి సోమయ్య, సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, పెద్దూరి సంజీవరావు తదితరులున్నారు.




# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి టిజేఎస్ మద్దతు

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీతో పొత్తు ధర్మంలో భాగంగా కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో వై.అశోక్ కుమార్ కు టిజేఎస్ మద్దతు ఉంటుందని టీజేఎస్ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి బి.బాబన్న తెలిపారు. టిజెఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణం లోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్, కుల గణన చేపట్టిందని, విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి అవకాశాలు పెంచిందని తెలిపారు. స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు ముఖ్యమైన నిర్ణయమన్నారు. ఈ ఎమ్మెల్సీ అభ్యర్థులకు పట్టభద్రులు, ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పదేళ్ల పాలనలో మౌనంగా ఉన్న బిఆర్ఎస్ ఇప్పుడు మాట్లాడుతున్నారని, రాజ్యాంగంపై అవగాహన లేకుండా బిజెపి వ్యాఖ్యలు చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిజేఎస్ జిల్లా అధ్యక్షుడు రాంచందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోనెల శ్రీనివాస్, విద్యార్థి యువజన సమితి జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్, సిరాజ్, పట్టణ అధ్యక్షులు ప్రదీప్, సోషల్ మీడియా నాయకులు పాముల వెంకట సాయి, జైపాల్ సింగ్, రాజు లు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన నల్ల పోచమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట..

## మొదటి రోజు పుణ్యవచనం గణపతి హెూమం తో ప్రారంభమైన ఉత్సవాలు..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ కేంద్రంలోని బేతాళ స్వామి కాలనీలో బేతాళ స్వామి ఆలయ పరిధిలో శ్రీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహెూత్సవము వైభవంగా ప్రారంభమైనది. మూడు రోజులపాటు జరిగేహెూకార్యక్రమంలో భాగంగా మొదటి రోజు పుణ్య వచనం గణపతి హెూమం పట్టణ ప్రధాన పూజారి జపాల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో, ఆగస్టు శాస్త్రి నేతృత్వంలో ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. రెండవ రోజు ఉదయం చండీ హెూమం తో పాటు సాయంత్రం కుమార్చన కార్యక్రమంలో కాలనీ పట్టణ మహిళ ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంగరంగ వైభవముగా నిర్వహించడం జరిగింది. చివరి రోజైనా ఆదివారం 23 ఫిబ్రవరి తేదీన ఉదయం అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరగనుంది. ఇట్టి కార్యక్రమానికి శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య శ్రీ హంపి విరూపాక్ష విద్యారణ మహా సంస్థాన పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ మంత్రోచ్చరణ మధ్య పోచమ్మ ప్రాణ విగ్రహ ప్రతిష్టాపన. ఇట్టి అద్భుత మహత్తర పుణ్యహెూకార్యక్రమానికి సకల గ్రామ భర్త జన మహాశయులు విచ్చేసి అమ్మవారి అనుగ్రహం పొందగలరని.బేతాళ స్వామి కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుహెూహన్మంత్ రావ్ పటేల్ తెలియజేశారు. కమిటీ సభ్యులు బస్వరాజ్ అప్ప (మాజీ సైనికులు), గాజుల రాజులు బాలకృష్ణ, కిరణ్ చంద్ర గౌడ్హెూరమేష్, మామిళ్ళ రాజు, మల్లికార్జున అప్ప, రవి సార్, మల్లేష్, హన్మడ్లు,హెూసోమయ్య చారి, విట్టల్, చందూర్ నారాయణ, నాయకులు కృష్ణారెడ్డి , అంజి రెడ్డి గారు గ్రామ పెద్దలు గడ్ రెడ్డి, మాసాని శ్రీనివాస్ రెడ్డి, సూర్యకాంతం పంతులు గ్రామ ప్రజలు కార్యక్రమాలు పాల్గొన్నారు ..



# క్రీడలతో శారీరక మానసిక దృఢత్వం




**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

విద్యార్థుల భవిష్యత్తు ఎదుగుదలకు క్రీడలు ముఖ్యమని, తల్లిదండ్రులు క్రీడలను ప్రోత్సహించాలని, క్రీడలతో శారరీకంగా మానసికంగా దృఢత్వాన్ని కలుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్, దారా రవి సాగర్ తెలిపారు. పట్టణంలోని సిఐఎస్ఎఫ్ బ్యారెక్స్ లో తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు రెండవ రోజు ఆదివారం కొనసాగాయి. రెండవ రోజు పోటీలను బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, దారా రవి సాగర్, రజిని దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై, పోటీలను ప్రారంభించారు. రెండవ రోజు పోటీలకు వివిధ జిల్లాల నుంచి సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్ గౌడ్, రవి సాగర్ లు మాట్లాడుతూ, రానున్న బిజెపి ప్రభుత్వంలో ప్రతి పాఠశాలలో కరాటేను తప్పనిసరి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రంగు శ్రీనివాస్, మాయ రమేష్, బిజెపి నాయకులు రజనీష్ జైన్, అక్కల రమేష్, దుర్గం అశోక్, డివి దీక్షితులు, సప్పిడి నరేష్, కరాటే మాస్టర్లు హరికృష్ణ, భూమయ్య, సంతోష్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

# సిద్దాపూర్‌లో పట్ట భద్రుల ప్రచారం..


**టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి**



వర్ని మండలం లో ని సిద్దాపూర్ గ్రామమం లో ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి కోసం ప్రచార%శీ% చేస్తునట్టు గ్రామ అధ్యక్షుడు బామన్ అజయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్, నిజామాబాదు, మెదక్, ఆదిలాబాద్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ చిన్న మైల్ అంజిరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్ లను సూచించారు. మరియు దేశంలో బీజేపీ చేస్తున్న అభివృద్ధి పనులను ఓటర్ లకు వివరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ బాన్సువాడ సోషల్ మీడియా కో కన్వీనర్ మరియు మండల మోర్చా ఉపాధ్యక్షుడు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్**



సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడ్ల రజినీకాంత్ వివాహ వేడుకల్లో ఎల్లారెడ్డి బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పాల్గొన్నారు. కామారెడ్డి లోని ఈఎస్ఆర్ గార్డెన్‌లో జరిగిన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తునూర్ బిఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు గుడ్ల శ్రీకాంత్, నాయకులు శ్రీకాంత్, కార్తీక్, వినోద్, సాయి, చక్రధర్, తుకారం, సంజీవ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ అభ్యర్థి కోసం మాజీ మంత్రి నేరెళ్ల ప్రచారం

**టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి**



గాంధారి మండల కేంద్రం లో కరీంనగర్, నిజామాబాదు, మెదక్, ఆదిలాబాద్ బీజేపీ పట్ట భద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ చిన్న మైల్ అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిచాలని మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం లో బీజేపీ అభివృద్ధి చేస్తున్న పనులను ఓటర్ లకు వివరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు సాయిబాబా, జిల్లా సీనియర్ నాయకులు జువ్వడి శ్రీకాంత్ పట్టణ అధ్యక్షులు గంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంత్ గాడ్గే బాబా స్ఫూర్తినీ అలవరుచుకోవాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



ఈ తరం యువతి యువకులు సంత్ గాడ్గే బాబా స్ఫూర్తిగా తీసుకొని, సేవా కార్యక్రమాలను కొనసాగించాలని బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ తెలిపారు. బీసీ సమాజ్ ఆధ్వర్యంలో సంత్ గాడ్గే బాబా జయంతిని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో సంత్ గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, సంత్ గాడ్గే బాబా ఆధ్యాత్మిక విషయాల బోధించడంతో పాటుగా అనేక సమస్యల గురించి ప్రజల్లో చైతన్యం కలిగించడం సేవా కార్యక్రమాలను చేపట్టడం వంటివి చేసేవారని తెలిపారు. ఆకలితో ఉన్నవారికి ఆహారం, దాహంతో అలమటించే వారికి నీరు అందించే వారిని, దుస్తులు లేని వారికి వస్త్రాలు, పేదలకు నాణ్యమైన విద్య, రోగులకు నాణ్యమైన వైద్యం, నిరుద్యోగులకు ఉపాధి కల్పించి, పేద యువతీ యువకులకు వివాహం జరిపించడం లాంటి అనేక సేవా కార్యక్రమాలు చేసినటువంటి సంఘసంస్కర్త సంత్ గాడ్గే బాబా అని కొనియాడారు. 150 పాఠశాలలను నెలకొల్పి, అనేక ఆసుపత్రులను నెలకొల్పి, పేదవారికి విద్య, వైద్యం ఉచితంగా అందించినటువంటి గొప్ప సంఘసంస్కర్త అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ సీనియర్ నాయకులు బొలిశెట్టి లక్ష్మణ్, నాయకులు పొట్టాల మల్లేష్, పోరండ్ల శ్రీనివాస్, బద్ధి శ్రీనివాస్, గుమ్ముల శ్రీనివాస్, వెన్నంపల్లి మురళి, గుండ్ల లక్ష్మణ్, గుమ్మల సుదర్శన్ లు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న పోచారం

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. బాన్సువాడ పట్టణ శివారులోని ఎస్ఎంబి ఫంక్షన్ హాల్‌లో బంజారా సేవా సంఘం అధ్యక్షుడు బద్యా నాయక్ కుమార్తె వివా హా వేడుకకు హాజరై నూతన వధూవరులు దివ్య భారతి - ధనరాజ్లకుశుభాకాంక్షలు తెలిపారు. భారత్ గార్డెన్ లో తూప్రాన్ శ్రీనివాస్ గౌడ్ కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులు అభిలాష్ గౌడ్ - యామిని ల కు శుభాకాంక్షలు తెలిపారు.

# బాపూనగర్ లో వ్యక్తి అదృశ్యం

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



ఎడపల్లి మండలం బాపూనగర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి శనివారం మధ్యాహ్నం నుండి కనబడడం లేదని ఆవ్యక్తి భార్య ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.వివరాలు ఇలా ఉన్నాయి... ఎడపల్లి మండలం బాపూనగర్ గ్రామనికి చెందిన కట్కూరి రాములు (40) అనే వ్యక్తి శనివారం ఇంటి నుండి బయటకు వెళ్లిన తన భర్త తిరిగి రాకపోవడంతో బంధువుల ఇళ్లలో వాకబు చేసినా వివరాలు లభించకపోవడంతో రాములు భార్య కట్కూరి నాగజ్యోతి ఆదివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.నాగజ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# టీటీడీ ఆలయాన్ని దర్శించుకున్న పోచారం

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**




బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి దర్శనం అనంతరం దేవస్థానం పరిధిలో స్వాగత తోరణం ( అలిపిరి ) నుండి గుట్ట పైన గుడి వరకు కాలి నడకన వచ్చే భక్తుల సౌకర్యార్థం నూతన వాహనాన్ని ప్రారంభించిన పోచారం . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పోచారం వెంట ఉన్నారు.

# బరంగ్ ఏడి గీలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బరంగ్ ఏడిగి గ్రామంలో బాన్సువాడనియోజకవర్గ ప్రియతమా నాయకులు, ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాల రాజ్ ,మాజీ డిసిసిబి చైర్మన్ భాస్కర్ రెడ్డి సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ తరఫున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోండ్ల రాజు, పసుపుల రమేష్, దేవానంద్ దేశ్, కుమ్మరి గంగారం, మేత్రి నాగోండ , దశరథ్, సాయిబాబా, సాయిలు, రా చప్ప, మెత్ర్ రాజు, వినోద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
24-02-2025


# ఎయిర్‌పోర్టు టు ఫ్యూచర్ సిటీ 40 నిమిషాల్లోనే

**రావిర్యాల మీదుగా గ్రీన్ కారిడార్ మెట్రోరైల్**

**మార్చి లోగా డిపిఆర్ పూర్తి**

**బహదూర్‌గుడా, పెద్ద గోల్కొండలో అంతర్జాతీయ స్థాయిలో స్టేషన్ల నిర్మాణం**

**గ్రీన్‌ఫీల్డ్ రహదారిపై 22 కిలోమీటర్లు భూతలంపై మెట్రో**

**ఎంఆర్‌ఎల్ ఎండి ఎన్‌విఎస్ రెడ్డి క్షేత్రస్థాయి పరిశీలన**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్

ఫ్యూచర్ సిటీ మెట్రో కారిడార్ డిపిఆర్ మా ర్చిలోగా పూర్తి కానుందని హైదరాబాద్ ఎ యిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎండి ఎన్‌విఎస్ రెడ్డి తెలిపారు. ఎయిర్‌పోర్ట్ నుండి మీర్‌ఖాన్‌పేట్‌లో నిర్మాణంలో ఉన్న స్కిల్ యూనివర్సి టీ వరకు మెట్రో కారిడార్ డిపిఆర్ తయారీ కోసం జరుగుతున్న సర్వే పనులను ఆయన ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో పరిశీలిం చి అనేక సూచనలు చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్, సి కింద్రాబాద్, సైబరాబాద్ తర్వాత వరుస లో నాలుగో సిటీగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చే యాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దా ర్శనికతకు దిశగా అడుగులు పడుతున్నాయని అన్నారు. కాలుష్యరహిత గ్రీన్ సిటీగా ప్రపంచంలోనే అద్భుత నగరాల సరసన చేరాలన్నది సిఎం సంకల్పమని తెలిపారు. ఆ దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో రైల్ సంస్థ హెచ్‌ఎండిఎ, టిజిఐఐసితో కలిసి మెట్రో రైల్ విస్తరణ ప్రణాళిక సిద్ధం చేస్తోందని తెలిపారు. ఫ్యూచర్ సిటీకి అనుగుణంగా గ్రీన్ కారిడార్‌లను అభివృద్ధి చేసి, అంతర్జాతీయ విమానాశ్రయం నుండి త్వరితగతిన సులభంగా ఫ్యూచర్ సిటీకి చేరుకునే ప్రణాళిక ఉండాలన్నది ముఖ్యమంత్రి అభిమతంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ ఆలోచనలు వాస్తవరూపం దాల్చేందుకు కసరత్తు చేస్తున్నామని, దాదాపు పదిహేను వేల ఎకరాలలో విస్తరించనున్న భవిష్యనగరిని కాలుష్యరహిత నగరంగా రూపొందించడంలో, దానికి అంతర్జాతీయ స్థాయి ప్రయాణ సౌకర్యాలు కల్పించడంలో మెట్రో రైలుతో కూడిన ఈ గ్రీన్ కారిడార్ ప్రముఖ పాత్ర వహిస్తుందని తెలిపారు. కొంగర కలాన్ దాటిన తరువాత ప్రస్తుతం రోడ్ లేకపోవడం వల్ల కాలినడకన కొండలు, గుట్టలు దాటుకొని ఆయన ఈ క్షేత్ర పర్యటన జరిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుండి ఫ్యూచర్ సిటీకి వెళ్లే మెట్రో మార్గం దాదాపు 40 కిలోమీటర్లు ఉంటుందని, అది ఎయిర్ పోర్ట్ టెర్మినల్ నుండి మొదలై, కొత్తగా ఏర్పడబోయే మెట్రో రైల్ డిపో పక్క నుండి ఎయిర్‌పోర్ట్ సరిహద్దు గోడ వెంబడి ఎలివేటెడ్ మార్గంగా మన్సాన్ పల్లి రోడ్డు గుండా 5 కిలోమీటర్లు ముందుకు సాగాక పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్‌కి చేరుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా అక్కడ బహదూర్‌గుడాలో ఉన్న దాదాపు 1000 నుండి 1500 ఎకరాల ప్రభుత్వ భూమిని అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తోడ్పడేలా బహదూర్‌గుడా, పెద్ద గోల్కొండలో రెండు మెట్రో స్టేషన్లను అత్యంత ఆకర్షణీయంగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నుండి తుక్కుగూడ ఎగ్జిట్ మీదుగా రావిర్యాల్ ఎగ్జిట్ వరకు దాదాపు 14 కిలోమీటర్ల పొడవునా ఈ మెట్రో మార్గాన్ని ఎలివేటెడ్ మెట్రో మార్గంగా ఓఆర్ఆర్‌లో మెట్రో రైల్‌కి కేటాయించిన భాగంలో తక్కువ ఎత్తులో నిర్మిస్తామని తెలిపారు.

## శాస్త్రీయ విద్యాకోసం ఎల్లపుడు ఉద్యమం..

**ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు**

**బైరాపూర్ రవీందర్ గౌడ్..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



విద్యార్థుల శాస్త్రీయ విద్యాకోసం ఎల్లపుడు ఉద్యమాలు చేస్తామని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులనూ విద్యార్థులు గమనించాలని,శాస్త్రీయ విద్యాను సక్రమంగా అందిచడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కానీ సంక్షేమ హాస్టలల్లో కానీ కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పటించుకోవడం లేదని, పేద మధ్య తరగతి వర్గాల విద్యార్థులకూ విద్యాను దూరం చేయాలనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహారిస్తుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలపై మా ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఎల్లపుడు అలుపెరగని పోరాటాలు చేస్తుందన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరు...



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా గాంధారి మండలంలోని మహాదేవ్ పల్లిలో ఆదివారం ఎం.ఎల్.ఏ మదన్మోహన్ ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేశ్వర్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్లను ప్రచారం చేయడం జరిగింది..ఈ సందర్బంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించడం జరిగింది..ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో గుడిమెట్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా గాంధారి మండలంలోని గుడిమెట్ లో ఆదివారం ఎం. ఎల్. ఏ మదన్మోహన్ ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భోజరావు ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్లను ప్రచారం చేయడం జరిగింది..ఈ సందర్బంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించడం జరిగింది..ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఏఎంసి చైర్మన్ లాభానా జాతీయ అధ్యక్షులు



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కు చెందిన బస్సి శ్యామ్ రావు కుమార్తె పెళ్లి వధువువరులైన గవర్నమెంట్ రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ ఆఫీసర్ బస్సి ప్రీతి గారి వివాహ వేడుకలో పాల్గొన్న లాభానా జాతీయ అధ్యక్షుడు మాజీ ఏ.ఎం.సి చైర్మన్ తాన్ సింగ్ ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి దశరథ్ నాయక్, మాజీ ఎంపిపి చందా నాయక్,గాంధారి సొసైటీ డైరెక్టర్ రాథోడ్ నెహ్రు,లెక్చరర్ మేగ్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కేఆర్ దిలీప్ రాజ్

వర్దన్నపేట,23ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:

నూతన వధూవరులను హనుమకొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ఆశీర్వదించారు. ఆదివారం వర్దన్నపేట మండల కేంద్రంలోని లక్ష్మి గార్డెన్స్ లో నిర్వహించిన కట్ర్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి సతీష్ అర్చన దంపతుల కుమార్తె లక్ష్మి ప్రసన్న, జఫర్ ఘడ్ మండలం ఓగులాపూర్ గ్రామానికి చెందిన మొగులగాని శోభ కుమారస్వామి దంపతుల కుమారుడు సందీప్ ల వివాహ వేడుకకు హనుమకొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు దేవస్థానం కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్, రాష్ట్ర మైనారిటీ విభాగం నాయకులు మహ్మద్ చోటు బాయ్, మండల నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్, పులి శ్రీనివాస్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం, నాయకులు గజ్జెల సదయ్య, తీగల సునీతా, విలాసారపు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో వర్ని మండల కాంగ్రెస్ నాయకులు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం పాత వర్ని గ్రామంలో శనివారం పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డికి మీ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వర్ని ఏఎంసి చైర్మన్ కులకర్ణి సురేష్ బాబా ఆధ్వర్యంలో ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచారంలో బాలగౌడ్, హనుమంత్ రావు, హ్యాన్మాండ్లు, మారుతి సేటు, మొండి అర్జున్, సతీష్, సాదుల సురేష్, బలేష్, బసయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న బాన్సువాడ దళిత సంఘం నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

నిజామాబాద్ బస్వా గార్డెన్ లో ఆదివారంజరిగినబాన్సువాడప్రభుత్వఏరియా హాస్పిటల్ అకౌంటెంట్ లక్ష్మణ్ కూతురు వివాహంకు హాజరై దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బాన్సువాడ దళిత సంఘాల నాయకులు, బాన్సువాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేర్రె నర్సింలు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య, సామాజిక ఆశయ సాధన సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సందుల గంగారం . తదితరులు, పాల్గొన్నారు.



## టీజీ సెట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం కోయగుట్ట బాలికల గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన టీజీ సెట్ పరీక్ష కేంద్రాన్ని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. పరీక్ష కేంద్రం ఏర్పాటు, నిర్వహణ, ఇతరత్రా అంశాలపై సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రంలో అన్ని మౌలిక వసతులు ఉండేవిధంగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. ఆమె వెంట రెవెన్యూ సిబ్బంది, తదితరులు, ఉన్నారు.

## చందూర్, మోస్ర, మండల కేంద్రాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**నిర్వహించిన బిజెపి నాయకులు శ్రీనివాస్ గార్గే....**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ పట్టణం, చందుర్, మోస్రా, మండలాల్లో బిజెపి నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ గార్గే ఆధ్వర్యంలో ఆదివారం గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి భారతీయ జనతా పార్టీ ఉమ్మడి నిజామాబాద్ కరీంనగర్ మెదక్ ఆదిలాబాద్ జిల్లాల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమైల్ ఫోటో ప్రక్కన ఒకటో నెంబర్ రాసి తమ మొదటి ప్రాధాన్యత ఓటుని వేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ గార్గే మాట్లాడుతూ ప్రస్తుతం ఎలాగైతే బిజెపి తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం పాత్ర పోషిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తా ఉన్నదో అదేవిధంగా మా అభ్యర్థి శాసనమండలిలో నిరుద్యోగుల గొంతుకై మాట్లాడుతారని నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడం కోసం పోరాటం చేయడానికి అంజి రెడ్డి సరైన వ్యక్తి అని, అందుకని తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వారికి వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరడం జరిగింది.కార్యక్రమంలో నాయకులు సాయి రెడ్డి, భూపాల్ రెడ్డి, సుదర్శన్ గౌడ్ శ్రీనివాస్, సాయి, సురేష్ గౌడ్, గణేష్ ,భరత్, తదితరులు, పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
24-02-2025
7

# దాయాదిపై భారత్ ఘన విజయం



### ఆరు వికెట్ల తేడాతో విక్టరీ.. విరాట్ శతకంపై ఉత్కంఠ
### రాణించిన శుభ్‌మన్ గిల్, శ్రేయాస్ అయ్యర్ పాక్ నాకౌట్
### చాంపియన్స్ ట్రోఫీలో సెమీస్‌కు చేరువలో టీమిండియా
### దేశవ్యాప్తంగా అభిమానుల సంబరాలు

దుబాయ్: ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ రెండో విజయాన్ని నమోదు చేసింది. పరుగులయంత్రం విరాట్ కోహ్లీ(100) మరోసారి బ్యాట్ ఝులిపించి, శతకొట్టడంతో ఆదివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్లతో ఘన విజయం సాధించింది. ఇక ఈ మెగాటోర్నీలో రెండో ఓటమిని చవిచూసిన పాక్ సెమీస్ ఆశలు అడియాశలయ్యాయి. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్థాన్ బ్యాటర్లను భారత బౌలర్లు ముప్పుతిప్పలు పెట్టారు. కట్టడిగా బౌలింగ్ చేసిన పాక్‌ను 242 పరుగుల తక్కువ స్కోరుకే ఆలౌట్ చేశారు. పాక్ బ్యాటర్లలో సౌద్ షకీల్ (62) హాఫ్ సెంచరీతో రాణించగా.. మహమ్మద్ రిజ్వాన్ (46), కుష్దిల్ షా(38) ఫర్వాలేదనిపించారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్(3/40) మూడు వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, హర్షిత్ రాణా తలో వికెట్ తీసారు. హార్దిక్ పాండ్యా(2/31)కు రెండు వికెట్లు దక్కాయి.

### భారత్‌కు శుభారంభం

అనంతరం లక్ష ఛేదనకు దిగిన టీమిండియా 42.3 ఓవర్లలో 4 వికెట్లకు 244 పరుగులు చేసి గెలుపొందింది. విరాట్ కోహ్లీ 100 (111 బంతుల్లో 7x4) అజేయ శతకంతో చెలరేగగా.. శ్రేయస్ అయ్యర్ 56(67 బంతులు: 5x4, 1x6) హాఫ్ సెంచరీలతో రాణించారు. శుభ్‌మన్ గిల్ 46(52 బంతులు: 7x4) కీలక ఇన్నింగ్స్ ఆడారు. 242 పరుగుల సాధారణ లక్ష్య ఛేదనకు దిగిన భారత్కు ఆశించిన శుభారంభం దక్కలేదు. కానీ కెప్టెన్ రోహిత్ శర్మ దూకుడుగా ఇన్నింగ్స్ను ఆరంభించడం భారత్‌కు కలిసొచ్చింది. ఓ భారీ సిక్సర్‌తో పాటు మూడు బౌండరీలు బాది భారత ఇన్నింగ్స్‌ను ఘనంగా ప్రారంభించాడు. పుల్ షాట్‌తో అతను కొట్టిన భారీ సిక్సర్ ఈ మ్యాచ్‌కే హైలైట్గా నిలిచింది. దూకుడుగా ఆడుతున్న రోహిత్ శర్మ(20)ను షాహిన్ షా అఫ్రిది స్టన్నింగ్ యార్కర్‌తో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఈ క్రమంలో క్రీజులోకి విరాట్ కోహ్లీ రాగా.. శుభ్‌మన్ గిల్ దూకుడుగా ఆడి ఒత్తిడిని తగ్గించాడు. మరోవైపు విరాట్ కోహ్లీ తనదైన సింగిల్స్, క్విక్ డబుల్స్ స్ట్రైక్ రొటేట్ చేశాడు. హ్యారీస్ రౌఫ్ బౌలింగ్‌లో ట్రేడ్ మార్క్ బౌండరీలతో కోహ్లీ అంతర్జాతీయ వన్డేల్లో 14 వేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు. ఇక హాఫ్ సెంచరీకి చేరువైన శుభ్‌మన్ గిల్‌ను అబ్రర్ అహ్మద్ స్టన్నింగ్ డెలివరీతో క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 69 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

### కోహ్లీ సెంచరీ, అయ్యర్ హాఫ్ సెంచరీ..

బ్యాటింగ్‌తో వచ్చిన శ్రేయస్ అయ్యర్‌తో కలిసి కోహ్లీ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఆరంభంలో ఆచితూచి ఆడిన ఈ జోడీ ఆ తర్వాత బౌండరీలతో విరుచుకుపడింది. ఈ క్రమంలో కోహ్లీ 62 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆరంభంలో తీవ్రంగా తడబడ్డ శ్రేయస్ అయ్యర్ ఆ తర్వాత స్విచ్ హిట్, స్వీప్, రివర్స్ స్వీప్లతో ఎదురుదాడికి దిగాడు. ఈ క్రమంలో అతను 63 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే ఇమామ్ ఉల్ హక్ స్టన్నింగ్ క్యాచ్‌తో అయ్యార్ వెనుదిరిగాడు. దీంతో మూడో వికెట్కు నమోదైన 114 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అనంతరం వచ్చిన పాండ్య సయితం తొలుత దూకుడుగానే ఆడేందుకు ప్రయత్నం చేశాడు. అయితే రిజ్వాన్ బౌలింగ్ షహిన్ అఫ్రిదికి క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఇక అక్షర్మ పటేల్ క్రీజులోకి రావడంతో కోహ్లీకి సెంచరీ వైపు దూసుకెళ్లాడు. 42వ ఓవర్‌లో మూడో బంతికి పరుగులు రాబట్టిన కోహ్లీ వన్డేల్లో 51వ సెంచరీ పూర్తి చేసుకోవడమే కాకుండా భారత్‌కు ఘన విజయాన్ని అందించాడు.

### సమష్టిగా రాణించిన భారత బౌలర్లు..

తొలుత బ్యాటింగ్‌కు దిగిన పాక్‌కు శుభారంభం దక్కలేదు. ఓపెనర్ బాబర్ ఆజామ్(23) మరోసారి నిరాశపరిచాడు. మంచి ఇంటెంట్‌తో బ్యాటింగ్ చేసిన బాబర్ ఆజామ్‌ను హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో కీపర్‌కు క్యాచ్ ఇచ్చ పెవిలియన్ చేరాడు. అనంరతం అక్ష ర్ పటేల్ స్టన్నింగ్ ఫీల్డింగ్‌తో ఇమామ్ ఉల్ హక్(10) రనౌట్ చేశాడు. దీంతో పాక్ 47 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన బాబర్ ఆజామ్, సౌద్ షకీల్ ఆచితూచి ఆడారు. ఆదుకున్న షకీల్, రిజ్వాన్ నిదానంగా పరుగులు చేశారు. దాంతో చాలా సేపటి వరకు బౌండరీ నమోదు కాలేదు. హాఫ్ సెంచరీ ముంగిట సౌద్ షకీల్ బౌండరీలు కొట్టాడు. దాంతో అతను 63 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తిచేసుకున్నాడు. హాఫ్ సెంచరీ ముంగిట దూకుడుగా ఆడేప్రయ ప్రత్నం చేసిన మహమ్మద్ రిజ్వాన్‌కు ఓ లైఫ్ కూడా లభించింది. అతను ఇచ్చిన క్యాచ్‌ను హర్షిత్ రాణా నేలపాలు చేశాడు. కానీ ఆ మరుసటి ఓవర్‌లోనే అక్షర్ పటేల్ అతన్ని క్లీన్ బౌల్డ్ చేసి 104 పరుగుల భాగస్వామ్యానికి చెక్ పెట్టాడు. కుల్దీప్ తీన్మార్.. ఆ వెంటనేసౌద్ షకీల్ క్యాచ్ ఇవ్వగా.. కుల్దీప్ యాదవ్ నేలపాలు చేశాడు. కానీ ఆ తరువాతి ఓవర్‌లో పాండ్యా అతన్ని ఔట్ చేశాడు. ఆ తర్వాత పాకిస్థాన్ వరుసగా వికెట్లు కోల్పోయింది. సల్మాన్ అఘా(19)ను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయగా.. తయ్యబ్ తాహిర్(4)ను జడేజా క్లీన్ బౌల్ చేశాడు. షాహిన్ షా అఫ్రిది(0)ని డకౌట్ చేసిన కుల్దీప్.. మరో ఓవర్లో నసీమ్ షా(14)ను ఔట్ చశాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా.. మరోవైపు కుష్దీల్ షా ఒంటరిపోరాటం చేశాడు. ఈ ఇన్నింగ్స్ అతనే మూడు సిక్సర్‌లు బాదాడు నమోదు చేశాడు. 43 ఓవర్ల వరకు ఈ ఇన్నింగ్స్‌లో ఒక్క సిక్స్ నమోదు కాలేదు. అక్షర్ పటేల్ బౌలింగ్లో ఓ సిక్స్ బాదిన కుష్దిల్ షా.. మహమ్మద్ షమీ బౌలింగ్‌లో మరో రెండు సిక్స్‌లు బాదాడు. హర్షిత్ రాణాను అక్షర్ పటేల్ రనౌట్ చేయగా.. ఆఖరి ఓవర్‌లో కుష్దిల్ షా క్యాచ్ ఔటవ్వడంతో 242 పరుగుల వద్ద పాక్ ఇన్నింగ్స్ ముగిసింది.

## ఘనంగా ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పతాక ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. అఖిలభారత కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు లాల్జీ దేశాయ్, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ప్రతినెల చివరి ఆదివారం, జాతీయ జెండా ఆవిష్కరణకు పిలుపునిచ్చారు .ఈ మేరకు బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సందోహం మధ్య బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జెండా ఎల్లప్పుడూ పేద ప్రజలకు అండదండగా ఉంటుందన్నారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు కట్టి వ్యవసాయాన్ని సస్యశ్యామలం చేయగా రాజీవ్ గాంధీ ఐటీ రంగాన్ని పీవీ నరసింహారావు సంస్కరణలు ప్రవేశపెట్టి దేశాన్ని శరవేగంగా అభివృద్ధి చేశారని పేర్కొన్నారు.నాయకులు గీతాన్ని నాయకులు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి, ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, డిస్టిక్ ఇంచార్జ్ సేవాదళ్ పార్టీ వాజిద్ పాషా, అంజాద్,టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సి సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున, పాల్గొన్నారు.

## ఇస్తా లైఫ్ మెడికాట్రిక్స్ స్టూడియో న్యూట్రిషన్ లైఫ్ ప్రారంభించిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఇస్తా లైఫ్ మెడికాట్రిక్స్ స్టూడియో న్యూట్రిషన్ లైఫ్ ప్రారంభోత్సవానికి డాక్టర్ కిషోర్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమారు విశిష్ట అతిథిగా విచ్చేసి ఇస్తాలైఫ్ మెడికాట్రిక్స్ స్టూడియోనీ రిబ్బన్ కటింగ్ తో స్టూడియో ఓపెన్ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు వేముల మహేష్ , పోలెబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు,పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కొరడాల నరేష్ కి మాతృవియోగం..

### నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కొరడాల నరేష్ కి మాతృవియోగం కలిగిందని, శనివారం రాత్రి 10.30 గ.లకు కొరడాల పుల్లమ్మ అకాల మరణం చెందారు. విషయం, స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, నరేష్ నివాసానికి వెళ్లి పుల్లమ్మ పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు,అనంతరం నరేష్ ని పరామర్శించి అమ్మ అకాల మరణం పట్ల కలత చెంద వద్దని ఓదార్చి సానుభూతితో సంతాపం ప్రకటించారు.



ఆదివారం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో దివ్య విమాన స్వర్ణ గోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు ఎనుమల రేవంత్ రెడ్డి పాల్గోన్న సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శాలువ కప్పు సన్మానించారు.

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

## బోయ కిషన్ ఆధ్వర్యంలో ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణ

### పాల్గొన్న పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ జన్మభూమి కాలనీలో బోయ కిషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రపం చానికి పరమ పవిత్రమైన రామాయణాన్ని వరంగా ఇచ్చిన ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరణ చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి గొప్ప వ్యక్తి అని, సంస్కృత సాహిత్యంలోపేరెన్నికగల కవి,రామాయణాన్ని రచించి, సంస్కృతభాషకు ఆదికవిగా గుర్తింపు పొందాడు. ఇతడే శ్లోకమనే ప్రక్రియను కనుగొన్నాడు. ప్రచేతసుని పుత్రుడు కాబట్టి అతడు ప్రాచేతసుడు అని కూడా ప్రసిద్ధం అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. వాల్మీక రామాయణంగా అందరికీ తెలిసిన వాల్మీకంలో 23వేల శ్లోకాలు 7కాండాలుగా (ఉత్తరకాండ సహా)విభజించబడి ఉన్నాయి. రామాయణంలో 4 లక్షల ఎనభై వేల పదాలు ఉన్నాయి. ఇది మహాభారత కావ్యంలో దాదాపుగా పావు వంతు భాగం అని, రామాయణం భారతీయ వ్మాయంలో ఆదికావ్యంగాను, దానిని సంస్కృతంలో రచించిన వాల్మీకి మహాముని ఆదికవిగాను సుప్రసిద్ధం అని, గొప్ప కవి అని , ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శం అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేటర్ అడ్డాల స్వామి, వాల్మీకి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రేపల్లె కృష్ణ వాల్మీకి, తెలంగాణ స్టేట్ ప్రధాన కార్యదర్శి జ్యోతి, బోయ నగేష్, బోయ తిమ్మప్ప, అభిమానులు, నాయకులు , కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సహాయక చర్యలు

(మొదటి పేజీ తరువాయి)..

శ్వాస తీసుకోవడం కష్టమని తెలుస్తోంది. ఘటనా స్థలానికి చేరుకున్న మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు. 8 మంది బాధితులను క్షేమంగా రక్షించేందకు శాయశక్తులా కృషి చేస్తున్నామని మంత్రులు తెలిపారు. సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సైతం ఘటనా స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

### లోకో ట్రైన్‌లో సొరంగంలోకి వెళ్లిన మంత్రి జూపల్లి

ఎన్డీఆర్ఎఫ్, సైనిక బృందాలతో పాటు మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా లోకో ట్రైన్‌లో సొరంగంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సొరంగం లోపలికి ఆక్సిజన్ పంపుతున్నామని, వాటర్ తోడేసే పనులు నిరంతరం సాగుతున్నాయని వెల్లడించారు. రెస్క్యూ టీమ్‌లు రాత్రి నుంచి అక్కడే పని చేస్తున్నాయని చెప్పారు. కూలిన మట్టి, నీరు చేరడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోందన్నారు. వాటిని తొలగించే పనిలో సహాయక బృందాలు శ్రమిస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే టన్నెల్ బోర్ మిషన్ వరకూ సహాయక బృందాలు చేరుకున్నాయని, కార్మికులను రక్షిస్తామని దీమా వ్యక్తం చేశారు.






ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరెకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

## పాక్, బంగ్లాదేశ్ మధ్య మళ్లీ వాణిజ్య బంధం

ఇస్లామాబాద్ : 1971లో దేశ విభజన తరువాత పాకిస్తాన్, బంగ్లాదేశ్ సరాసరి వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించాయి. మొదటిసారిగా ప్రభుత్వ ఆమోదిత సరకుల నౌక పోర్ట్ ఖాసిమ్ నుంచి బయలుదేరిందని ఒక మీడియా వార్త తెలిపింది. పాకిస్తాన్ వాణిజ్య సంస్థ (టిసిపి) ద్వారా 50 వేల టన్నుల పాకిస్తానీ బియ్యం కొనుగోలుకు బంగ్లాదేశ్ అంగీకరించింది. ఈ మేరకు ఈ నెల ప్రథమార్ధంలో ఒక ఒప్పందం కుదిరింది. 'మొదటిసారిగా ప్రభుత్వ కార్గోలో పాకిస్తాన్ జాతీయ నౌకాయాన సంస్థ (పిఎన్ఎస్‌సి) నౌక బంగ్లాదేశ్‌లోని ఒక రేవులో లంగరు వేస్తుంది. సాగరయాన వాణిజ్య సంబంధాల్లో అది గణనీయమైన మైలురాయి అవుతుంది' అని 'ఎక్స్‌ప్రెస్ ట్రైబ్యూన్' వార్తా పత్రిక తెలియజేసింది.

## జెఎన్‌టీయూహెచ్‌లో మెగా జాబ్ ఫెయిర్ - 2025

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, హైదరాబాద్ లో మెగా జాబ్ ఫెయిర్ 1 మార్చి 2025 న నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమాన్ని నిపుణసేవా ఇంటర్నేషనల్ నిపుణ ఎస్ ఇ డబ్ల్యూ ఏ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్ రెడ్డి గోడ పత్రికను విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమం, వీసీ లౌంజ్ , పరిపాలనా భవనం లో నిర్వహించబడుతుంది.

## సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మహమ్మద్ జావీద్ గుండెపోటుతో ఆకస్మిక మృతి

### జావేద్ పార్థివదేహానికి నివాళులర్పించిన ఇంచార్జి బండి రమేష్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మూసాపేటకు చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మహమ్మద్ జావీద్ గుండెపోటుతో ఆదివారం ఆకస్మిక మృతి చెందారు. విషయం తెలుసుకున్న కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, జావేద్ పార్థివదేహానికి పూలమాలనేసి నివాళులర్పించారు జావేద్ కుటుంబ సభ్యులను బండి రమేష్ పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999